# 17

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో సహనము (దీర్ఘశాంతము)

## (గలతీయులకు 5:22, 23)

ఆత్మ ఫలము యొక్క నాలుగవ లక్షణము సహనము (NASB), లేదా దీర్ఘశాంతము (KJV). *సహనము గృహములో స్థిరత్వమును ఉత్పన్నము చేయుటకు సహకరించుటనునదియే* ఈ పాఠము యొక్క చర్చనీయాంశం.

నేడు అనేక గృహాలలో చివరికి క్రైస్తవ గృహాలలో కూడ చాలా అస్థిరత ఉంది కాబట్టి స్థిరత్వమును గూర్చిన సందేశమునందు మనము ఆసక్తి కలిగియుండవలసినవారమై యున్నాము. మన చుట్టూ అనేక గృహాలు చివరికి గృహములో ఒకరు లేదా ఇద్దరు భాగస్వాములు కూడ క్రైస్తవులైనప్పటికి గృహాలు ముక్కలగుచున్నాయి.

విడాకులతో విడిపోయిన వారిని దూషించుట మన లక్ష్యము కాదు. వివాహం చేసుకొనినవారికి లేదా ఏదో ఒకనటికి చిరకాలముండబోయే వివాహమును చేసు కోవాలనుకునేవారికి సహకరించుటకు ప్రయత్నించుటయే మన లక్ష్యము. మన సొంత వివాహాలు చిరకాలము నిలచిననూ నిలువకపోయిననూ శాశ్వత కాలముండు వివాహాలను ప్రోత్సహించుటకు ఆసక్తి కలిగియుండవలసినవారమై యున్నాము.

గృహము యొక్క స్వభావము గృహములో స్థిరత్వమును ఉత్పన్నము చేయడానికి ఎట్లు ఉపయోగపడుతుంది? తప్పు చేస్తున్నను, మనుష్యునితో జీవితాన్ని కొనసాగించేలా మనలను బలపరచుటకు ఉపయోగపడుతుంది. దీనిని ప్రయత్నించుట; అయితే ఆ ప్రజలు ఎవరు? ప్రతి ఒక్కరు!

ఒక గృహము విడిపోవునట్లు చేయునది ఏది? దీనిలో చేర్చబడినవారు చాలా శీఘ్రముగా "ఆయనే అబద్ధమాడాడు!"; "ఆయనే దొంగతనము చేశారు!"; "ఆయన బాధ్యత లేనివాడైయుండినాడు!"; "ఎప్పుడు ఒకదానితో ఏకీభవించడు!" "ఆమె మొండిది మరియు మూర్ఖురాలు!"; "ఆమె నా యెడల తప్పుగా వ్యవహరించింది" అని అంటుంటారు!

నిజముగా అటువంటి వైఫల్యాలు గృహమును విడిపోవునట్టుగా చేయునా? అటువంటి సమస్యలను ఎదుర్కొంటున్న ప్రతి వివాహపు జంట విడాకులను పొందుతున్నారా? లేదు అనేదే జవాబు. తప్పులు, అపరాధములు, దోషములు, ఏదైనప్పటికి కొంతమంది వాటితో అలాంటివారితో కలిసి జీవించుటకు నేర్చుకొని వివాహములో కొనసాగుచున్నారు!

"వీటితో జీవించుట," లేక "వీటిని సహించుట" దీర్ఘశాంతములో యిమిడియుంది. దానినే ఈ పాఠంలో మాట్లాడు కొనుచున్నాము.

ఏది ఏమైనప్పటికి, మనం ఆ విషయాన్ని విస్తరింపజేసేముందు. ఎక్కువ వాక్య సందర్భానికి మనము చర్చ కలిగియుండవలసిన వారమైయున్నాము. అదేమనగా, విభేదాలను పరిష్కరించుకొనుట. మన గృహములోని విభేదాలను పరిష్కరించుకొనుటకు మనమేమి

చేయవలసినవారమైయున్నాము. ఒక వ్యక్తి వేరొక వ్యక్తిని నిరుత్సాహపరచినప్పుడు, లేదా బాధపెట్టినప్పుడు లేదా భార్య భర్తలు విభేదించినప్పుడు ఎలా మనము సమస్యలను పరిష్కరించుకొనగలము?

**బైబిలు విభేదాలను పరిష్కరించుకొనుటకు కావలసిన సూచనలను అందించుచున్నది**

ప్రజల మధ్య విభేదాలను పరిష్కరించుటకు లేఖనాలు దేవుని యొక్క విధానాన్ని అందించుచున్నవి. విభేదాలు ప్రారంభము కాకముందే వాటిని ఆపివేసుకోవటమనేదే విభేదాలను పరిష్కరించుకొనుటకైన ఏకైక మార్గము!

**విభేదాలను నివారించండి**

నివారణయనేది మంచి చికిత్స. గృహములోని సమస్యలను నివారించుటకై తీసుకోదగిన కొన్ని మెట్లు ఏమిటి? మొట్టమొదటిగా యోగ్యమైన వ్యక్తిని పెళ్ళిచేసుకొనుట – అనగా ఎవరివలనైతే తరచూ విబేధాలు లేకుండా ఉంటాయో అటువంటి వ్యక్తిని వివాహమాడుట. ఎలా ఒక వ్యక్తి నేను యోగ్యమైన వ్యక్తినే ఎంచుకొన్నాను అనే నమ్మకమును కలిగియుంటాడు? దీనికి నాలుగు సలహాలు సహాయము చేయగలవు.

1. *క్రైస్తవుని వివాహము చేసుకొనుము* – అనగా ఒక విశ్వాసియైన క్రైస్తవుని వివాహము చేసుకొనుట.

2. *మంచి వ్యక్తిని వివాహము చేసుకొనుము* – అనగా ఆలోచించదగిన, దయగల, మరియు ప్రేమించెడి, అలాగే మంచిగా సంరక్షించువాడును, బాధ్యత కలిగినవాడిని, నిజాయతిగల వ్యక్తిని పెళ్ళి చేసుకొనుట.

3. *ఒకే పూర్వచరిత్ర కలిగిన వారిని వివాహము చేసుకొనుట.* ఇద్దరు వ్యక్తులలో ఒకే లక్షణాలు సర్వసాధారణముగా ఉన్నవారి వివాహములు ఎక్కువగా విజయవంతమైనవిగా ఉండును.

4. *అన్నింటి కంటె పైగా ఒక అందమైన అమ్మాయి లేదా అబ్బాయి "ప్రేమలో పడి" దానినే ఆధారముగా చేసుకొని వివాహము చేసుకొనరాదు.* కేవలము చూపుల పై లేదా అందము పై ఆధారపడిన వివాహము సహనమును కలిగి చిరకాలము నిలుచుననే నమ్మకము లేదు.

అదే విధముగా, విభేదాలను పరిష్కరించుకొనుటలో ఒకరితోనొకరు యోగ్యమగు రీతిలో వ్యవహరించుటకు మన వంతు ప్రయత్నము చేయుటకు కూడ తోడ్పడుతుంది. అనగా ప్రేమ కలిగియుండుటలో మర్యాదగాను, మంచి దయ కలిగియుండుట కూడ చేరియున్నాయి. దంపతులలో భాగస్వాములగువారు ఇతరులను సంతృప్తిపరచుటకు ప్రయత్నిస్తూ, ఇతరులకు సేవ చేసినట్టయితే వివాదాలనేవి చాలా తక్కువ తలెత్తును. ఇంకా, భర్త మరియు భార్య విషయములో ఏదైతే నిజమైయున్నదో మిగతావారి గృహ విషయంలో కూడా అదే నిజమైయున్నది, తల్లిదండ్రులు తమ పిల్లలను సరియైన రీతిలో ఆదరించవలసినవారైయున్నారు. (ఎఫెసీయులకు 6:4). పిల్లలను ఒకరినొకరు యోగ్యముగా ఆదరించుకొనవలసినవారైయున్నారు. విభేదాలను నివారించుటకు క్రైస్తవ సూత్రాలను అన్వయింప చేసుకొనుట మంచి మార్గమై ఉంది.

మనము మన వంతు ప్రయత్నము చేసినప్పటికి విభేదాలనేవి ఇంకను తలెత్తుతునే

ఉంటాయి. మనము అప్పుడప్పుడు ఇంకను యితరులను భాదపెడుతునే ఉంటాము. అయితే అప్పుడు మనమేమి చేయగలము?

## విభేదాలతో వ్యవరించేటప్పుడు బైబిల్‌పరమైన సూచనలను పాటించుట

ఒకసారి తప్పు జరిగితే, ఆ తప్పులవలనైన సమస్యను పరిష్కరించుకొనుటకు బైబిల్ ఏమి చెప్పుచున్నదో అది తప్పక చేయవలెను. ప్రాథమిక, అపరాధి బాధింపబడిన వాని యొద్దకు పోవాలని బైబిలు బోధించుచున్నది.

*ఒక గృహములో ఎవరైనా వేరొకరి పట్ల పాపము చేసినట్టయితే అక్కడ తప్పు జరిగిందని తెలియగానే నీవు నీ విరోధియైనవాని యొద్దకు వెళ్ళుట నీ బాధ్యత* (మత్తయి 5:23, 24). తప్పుచేసినవాడు విరోధియైన వారి యొద్దకు వెళ్ళి ఏమి చేయును? ఆయన తన పాపములను ఒప్పుకొనవలసివాడైయున్నాడు (యాకోబు 5:16ఎ)! అతడు తన తప్పుకూడా ఒప్పుకొనవలెను ("నన్ను క్షమించు అలాగు చేయడానికి ఒక మంచి కారణం కలదు"). మరియు తిరిగి ఎటువంటి ప్రతివాదన మాటలు, మాట్లాడకూడదు (నన్ను క్షమించు, నీది కూడ తప్పు ఉంది అని చెప్పక). అతడు తప్పు చేశాడని, అలా చేసియుండకూడదని అతను గుర్తించాలి. మరియు చేసినదానిని బట్టి అతడు పశ్చాత్తాపముతో మనఃపూర్వకముగా ఈ మాటలను వ్యక్తపరచలెను, మరియు అలాంటి తప్పులు తిరిగి చేయకుండుటకు ప్రయత్నించవలెను. అప్పుడు ఎవరి పట్లయితే తప్పు జరిగిందో వారు – "నేను నిన్ను క్షమించుచున్నాను" అని మనఃపూర్తిగా చెప్పవలెను.

ఎవరు పాపము చేసినను ఈ విధానమును తప్పకుండా అనుసరించవలసినదైయున్నది. పిల్లలు ఒకరినొకరు తమ తప్పులు ఒప్పుకొనవలసినవారైయున్నారు. పిల్లలు తమ తల్లిదండ్రుల యెదుట తమ పాపములను ఒప్పుకొనవలసినవారైయున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల తాము చేసిన తప్పిదములను ఒప్పుకొనవలసినవారైయున్నారు. ఉదాహరణకు తల్లిదండ్రులు ఎవరో ఒకరు తప్పుచేస్తే ఆమె లేదా అతను తమ పిల్లలతో నేను నీ పట్ల తప్పు చేశాను "నన్ను క్షమించు" అని చెప్పవలెను.

తాము చేసిన తప్పులు ఒప్పుకొన్న తరువాత, తప్పు చేసిన వారు ఎవరిపట్లనైతే తప్పు జరిగిందో వారు కూడా ప్రార్థించవలసినవారైయున్నారు. దేవుడు క్షమాపణ అనుగ్రహించునని తెలుసుకొని ఇద్దరు కలసి తప్పు జరిగిన వారిని క్షమించమని అడుగవచ్చు.

*ఒకరు తన ఇంటిలో ఇతరులు తమపట్ల తప్పుచేశారని, నమ్మినట్టయితే, మొదట ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళుట ద్వారా సమస్యలను పరిష్కరించుకొనుటకైన బైబిలు విధానము ప్రారంభమగుచన్నది* (మత్తయి 18:15). అపరాధియైన వ్యక్తి అపరాధము జరిగిన కుంటుంబ సభ్యుని దగ్గర వ్యక్తిగతముగా వెళ్ళి సమస్యలను పరిష్కరించుకొనవచ్చు. అతడు ఆ వ్యక్తి దగ్గరకు చాలా జాగ్రత్తగా వెళ్ళవలసినవాడైయున్నాడు. జరిగిన తప్పును గూర్చి ఒక వ్యక్తిని సమీపించడానికి మంచిదైన, మేలైన, మరియు సరియైన మార్గములు కలవు. సరియైన విధానములో, మేలైన సమయాన్ని ఎంచుకొనునట్లుగా, మాట్లాడవలసిన విషయాన్ని గూర్చి ముందుగా సిద్ధపడుట మరియు వెళ్ళుటలో మంచి ఉద్దేశమును కలిగియుండు చాలు. కానీ వెళ్ళుట అనేది చాలా ముఖ్యము. ఇంకా, ఇట్టి అవసరమైన చర్య త్వరగా జరగవలసినదైయున్నది. ఎఫెసీయులకు 4:26 "కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ

కోపము నిలిచియుండకూడదు” అని చెప్పుచున్నది. వివాహితులైన వారికొరకైన ఒక మంచి విషయమేమనగా, “కోపముతో నిద్రకు వెళ్ళకండి.”

**విభేదాలను పరిష్కరించుకొనుటకు బైబిలుపరమైన ప్రణాళికలు పనిచేయకుంటే ఎలా?**

సమస్యలు, విభేదాలను పరిష్కరించుకొనుటలో కొన్నిసార్లు బైబిల్‌పరమైన ప్రణాళికలు పని చేయవు. అనగా కొన్నిసార్లు ఎంతో సహనముతో ఎదుర్కొన్నను ఎదుటి వ్యక్తి మారుమనస్సు పొందునట్లు లేదా ప్రవర్తన మార్చుకొనునట్లుగా చేయవు.

**ఎందుకు ప్రజలు మారరు?**

ఎందుకు? ఎదుటి వ్యక్తి చేసిన తప్పును గూర్చి ఆ వ్యక్తితో మాట్లాడినప్పటికిని అతడు మారకపోతే అతడు మొండివాడని లేదా మూర్ఖమైనవాడని లేదా చెడ్డవాడని అనుకొనే అవకాశము కలదు. ఏది ఏమైనప్పటికి, అతను ఒప్పుకోనందుకు లేదా తిరుగుబాటు చేయడానికి వేరొక కారణము ఉండవచ్చు.

*మార్పు చెందవలసిన అవసరమును అంగీకరించుటయే విఫలమగును.* అతడు తాను చేసినది తప్పు అని అనుకొనడు కాబట్టి మార్పు చెందకుండా ఉండే ఒక అవకాశము కలదు. భర్త తన మురికి బట్టలను ఎక్కడబడితే అక్కడ విడిచిపెట్టుటను బట్టి భార్య విసుగు చెందియుండవచ్చు. అతడు తన బట్టలు శుభ్రముగా ఉంచాలని కోరినప్పటికి అతడు ఆమె యొక్క విన్నపాన్ని నిర్లక్ష్యము చేసియుండవచ్చు. అసలు అతడు ఎందుకు మారడో అతను 20–30 సంవత్సరాలకు పైగా అలాంటి అలవాటును కలిగి బహుశ విడిచిపెట్టుట కష్టమైయుండవచ్చు. బహుశ అతను ఎదుగుతున్న వయస్సులో అతడు అతని తండ్రి కలిసి విడిచిన బట్టలు ఎక్కడబడితే అక్కడ విడిచిపెట్టు అలవాటును కలిగియుండవచ్చు. వారి తల్లి ఆ బట్టలను ఎత్తుచుండునదై యుండవచ్చు, అతని తల్లి తన బట్టలను ఎత్తి శుభ్రపరచినప్పుడు ఎందుకు తన భార్య అలాగు చేయుటకు తిరస్కరించుచున్నదో కారణము ఆయనకు అర్థమైయుండకపోవచ్చు. లేదా బహుశ తన బట్టలు తాను శుభ్రపరచుకొనుట అనేది తన బలహీనత లేదా మగతనము కాదు అని అతను అనుకొనియుండవచ్చు. ఏదో ఒక కారణముతో అతడు తన బట్టలు ఎత్తుటకు ఇష్టపడకయుండవచ్చు.

*మానవ బలహీనత, ఇంకొక అవకాశమేమంటే.* బైబిల్ పరమైన విధానమును సమీపించినప్పటికి వివాహములో భాగస్వామి మార్పుచెందడానికి విఫలమైతే, అతడు లేదా ఆమె బలహీనురాలు లేదా బలహీనుడైయుండి శోధనను నివారించలేనివారైయుండచ్చు. త్రాగుబోతు భర్త లేదా భార్య విషయములో ఇట్టి అవకాశమును గూర్చి వివరించుట చాలా సులభము. ఎంతగా గద్దించిననూ, నిందించిననూ ఆల్కహాల్ సమస్యను పరిష్కరించలేదు. ఒకవేళ మద్యపానానికి దాసుడైనవాడు మంచి నిర్ణయము తీసుకొనినప్పటికి, అతడు తిరిగి మరలా త్రాగుబోతుగా మారడానికి, అనేకమైన బలమైన అవకాశములు కలవు. అనేక బలహీనతలు దాదాపు మద్యపాన బలహీనత వలే అధిగమించుటకు కష్టమైనవి. ఇంటిలో ఎవరైనా ఒక్కరు తమ పాపపు ప్రవర్తనను మార్చుకొనుటకు ఆమె లేదా అతడు తమ పాపము సంకెళ్ళను పగలగొట్టుటలో ఇబ్బందిని కలిగియుండును. బహుశ అది తన యొక్క వ్యక్తిగత బలహీనతయై యుండవచ్చు, అటువంటి పరిస్థితులలో అతనికి సహాయము

అవసరమైయుందని కుటుంబ వ్యక్తులు అర్థము చేసుకొనవలసినవారైయున్నారు.

**ప్రజలు మారనప్పుడు ఏమిచేయవచ్చు?**

భార్యభర్తలు ఇరువురు క్రైస్తవులైయుంటే, అటువంటప్పుడు బైబిల్ పరమైన పరిష్కారము పనిచేయవలసినదైయుంది. అతడు "నీవు అలా అనుకుంటే నేను మారటానికి ప్రయత్నము చేస్తాను" అని చెప్తాడు. ఆమె కూడ "అది తప్పని నీవనుకుంటే, నేను దానిని మరలా చేయను" అని చెప్పును. ఏదేమైనప్పటికి బైబిల్‌పరమైన పరిష్కారము పనిచేయకుండ విభేదాలకు చెందిన కారణము అలాగే నిలిచియుంటే ఏం చేయాలి? అనేకమైన పరిష్కార పద్ధతులను ఉపయోగించియుండవచ్చు.

*వేధించుట?* మనము దీనిని నిజముగా 99 శాతము తగ్గించవచ్చు. వేధించుట పని చేయదు. "నేను నా భర్తకు పదేపదే గుర్తుచేస్తుంటే ఆయన మారుతాడని" అని అనుకుంటుంది. అదే సమయములో భర్త, "ఆమె నన్ను ఇలా మరలా మరలా దీనిని గూర్చి నసపెట్టే కొద్ది నేను ఆమె కోరుకున్నది చేయను" అని అనుకొనవచ్చు. (భార్యకు ఏదైతే సలహాగా కనిపిస్తుందో దానిని భర్త నసపెట్టుటగా తీసుకోవచ్చు.)

*విడాకులు?* ఒకవేళ సమస్యకు పరిష్కారము రాలేదు వివాదాలు కొనసాగుతునే ఉన్నాయనుకోండి భార్యభర్తలు తమ వివాహ సంబంధాన్ని విడనాడాలా? వాస్తవానికి కొన్ని సమస్యలు పరిష్కరించబడటానికి అయోగ్యమైనవిగా గోచరిస్తాయి.

నాకు ఒక వ్యక్తి పరిచయం ఉన్నాడు. అతడు ఎప్పుడు తన భార్యపట్ల అగౌరవముగా వ్యవహరించేవాడు. అతడు ఆమెనుపరిహాసము చేసేవాడు మరియు ఆమె యొక్క వ్యక్తిత్వమును దెబ్బతీసేవాడు. ఏదీకూడా ఆ మనిషిని మార్చలేకపోయింది. అయితే ఆమె ఏం చేసియుండాలి? ఆమె అతనికి విడాకులు ఇవ్వాలా? కొంతమంది భాగస్వాములు త్రాగుబోతులను పెళ్ళిచేసికొనియుంటారు (త్రాగుబోతులైన ఆ భాగస్వామి నుండి విడాకులుపొందుటకు వారు ఏమి చేయుదురు? కొంతమంది స్త్రీ పురషులు డబ్బును గూర్చి నిర్లక్ష్యముగా ఉంటారు, ప్రతిఫలంగా వారి కుటుంబాలు ఎప్పుడు ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతుంటాయి. ఇటువంటి పరిస్థితులలో ఏం చేయాలి? విడాకులే సమాధానమా? వ్యభిచారమును గూర్చియైతే ఏంటి? వ్యభిచార సందర్భములో విడాకులు అనుమతించబడినవి కానీ కోరబడినవి కావు (మత్తయి 19:9). విడాకులే మంచి లేదా మేలైన సమాధానమా? మానసిక అనారోగ్యమును గూర్చి ఏమిటి? భాగస్వాములలో ఒకరు మానసికరోగియైతే వేరొకరు తమ వివాహాన్ని రద్దు చేసుకోవాలా?

ఈ ప్రశ్నలకు సమాధానము తెలుపుట అంత సులువైనది కాదు. భార్య లేదా భర్త తమ భాగస్వామి యొక్క తప్పులను సహించుట ద్వారా పాపమును బలపరచే అవకాశం ఉంది. భాగస్వామి అవిశ్వాసియై ఉన్నాడన్న వాస్తవమును బట్టి అనగా ప్రత్యేకముగా ఆమె కానీ అతడు కానీ అవిశ్వాసకరమైన స్థితిని – కొనసాగించుట అతనితో లేదా ఆమెతో జీవించుట యే కష్టతరముగా చేస్తుంది. భార్యభర్తలు తమలో ఒకరు రకరకముగా దూషించేవారు అయియుండవచ్చు; కానీ దేవుడు ఎవరు తన యొక్క జీవితాన్ని దూషించెడి భాగస్వామితో కలిసి జీవించుట ద్వారా ప్రమాదములో ఉండాలని కోరుకొనుట లేదు. అతడు లేదా ఆమె తన సొంత శారీరిక ఆరోగ్యాన్ని, మానసిక స్థితిని, ఆత్మీయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి

ఒక క్రైస్తవుడైన భర్త లేదా భార్య తన భాగస్వామిని విడచిపెట్టడానికి బలవంతపెట్టవచ్చు,[1] అయినప్పటికి, అటువంటి పరిస్థితులలో కూడా విడాకులను మేలైన లేదా మొదటి పరిష్కారము అనుకొనకూడదు. విడాకులనేది ఎప్పుడు చెడ్డవే, కొన్ని సందర్భాలలో ఇది కావలని చేసే చెడు కావచ్చు, కానీ ఇది ఎప్పుడు కూడ అనుకూలమైనదిగా చూడరాదు.

వివాహములో భాగస్వాములు మార్పుచెందడానికి – తిరస్కరించినప్పుడు మరల మరలా అడుగుట కానీ, లేదా విడాకులనేవి మంచి పరిష్కారమును అందించకుండినట్లయితే అప్పుడు ఏం చేయాలి? ఆ ప్రశ్న మనలను మరలా మన అంశము ప్రారంభించిన చోటుకే తీసుకు వెళ్తుంది.

## సహనము, లేదా దీర్ఘశాంతము అవసరంకావచ్చు

భౌతికమైన వివాధములను ఏది పరిష్కరించ లేకపోయినప్పుడు సహనమనేది అవసరం. "సహనమంటే" ఏమిటి?

### "సహనము" యొక్క అర్థము

పౌలు తరుచూ గలతీయులకు 5:22లోని విషయాన్ని వ్యక్తపరచే *makrothumia* అనే గ్రీకు పదాల రూపమును ఉపయోగించాడు. ఇది సాధారణముగా KJVలో దీర్ఘశాంతముగా తర్జుమా చేయబడింది. దీని యొక్క అక్షరార్థము దీర్ఘకాల నిగ్రహస్వభావం అని ఈ పదము "కోపము పుట్టించు సమయములో అనగా కోపపడి ప్రతికారము తీర్చుకొనక లేదా శిక్షించక తనను తాను నిర్భందించుకొనుటను"[2] సూచించుచున్నది. ఇది *hupomene* అనే వేరొక పదానికి చెందినదైయుంది. "దీర్ఘశాంతము"గా తర్జుమాచేయబడి "సహనశీలం," లేక "స్థిరత్వమును" సూచిస్తుంది, ప్రత్యేకముగా దేవుని యొద్దనుండి తిరుగుటకు పురికొల్పు ఒక గొప్ప ఒత్తిడి సమయంలో "సహనము" లేదా "నిలకడ" అను అర్థమును కూడా సూచించుచున్నది. ఇది సాధారణముగా *anoche*కు చెందినదైయుండి "ఓర్పు" అను పదముగా తర్జుమా చేయబడింది. *Makrothumia* అనునది విరోధియైన వ్యక్తి పట్ల గౌరవముతో చూపించు సహనమును" వ్యక్తపరచుట అని కొంత మంది భాషాపండితులు చెప్పిరి.[3]

నూతన నిబంధన ప్రకారము, (1) *దేవుడు దీర్ఘశాంతముగలవాడు లేదా సహనము కలిగినవాడు.* రోమీయులకు 2:4 "దేవుని యొక్క దీర్ఘశాంతము, మంచితనము, మరియు ఓర్పును" గూర్చి మాట్లాడుచున్నది (KJV; 1 పేతురు 3:19; 2 పేతురు 3:9, 15 చూడు). అలాగే, (2) *క్రీస్తు కూడ దీర్ఘశాంతము లేదా సహనమును కలిగినవాడని* మనము చదువగలము. తన మార్పుతో క్రీస్తు "పూర్ణమైన దీర్ఘశాంతమును" ప్రదర్శించబడులాగున తాను క్రీస్తు కృపను పొందినట్లుగా (1 తిమోతి 1:16) పౌలు చెప్పాడు. (3) *కాబట్టి క్రైస్తవులైనవారు దీర్ఘశాంతము కలిగినవారై యుండవలసినవారైయున్నారు.* ఈ విషయములోను, మరియు ఇతరుల విషయములోవలే (ఎఫెసీయులకు 5:1) మనము దేవునిని అనుసరించ వలసినవారమై యుండవలెను (1 కొరింథీయులకు 11:1; 1 పేతురు 2:21). కాబట్టి ఎఫెసీయులకు 4:1, 2 మరియు కొలొస్సయులకు 3:12, 13 రెండును క్రైస్తవులు దీర్ఘ శాంతము గలవరైయుండవలెనని కోరుచున్నవి. ఈ ఎఫెసీయులకు 4:1, 2లో సహనము పూర్ణ వినయము మరియు సాత్వికముగా మరియు "ప్రేమతో ఒకరినొకరు సహించుటలో"

సంబంధము కలిగియుంది. కొలొస్సయులకు 3:12-14లో సహనము "జాలిగలమనస్సు, దయాళత్వము, వినయము, సాత్వికముతో," "ఒకరినొకడు సహించుచు," "ఒకనినొకడు క్షమించుకొనుటలోను" మరియు "ప్రేమతోను" సంబంధము కలిగియుంది.

మనము ఈ రెండు సమాచారములను లేదా వివరణలను ఒక చోటికి చేర్చినప్పుడు మనము ఈ క్రింది వాటిని నేర్చుకొందుము: ఈ పదము కోపము పుట్టించు సమయములలో కూడ మనము కోపముతో ప్రతికారము తీర్చుకోనకుండా, లేదా శిక్షించకుండా మనలను మనము నిర్భంధించు కొనుటను సూచించుచున్నది. విరోధియైన వ్యక్తులపట్ల గౌరవముతో సహనమును కలిగియుండుట. ఇది కోపానికి వ్యతిరేకము. ఇది కనికరము దయ క్షమాపణ మరియు ప్రేమతో సంబంధము కలిగియుంది.

కాబట్టి మనము సహనమును కలిగి వివాహములో అటువంటి చిహ్నమును ప్రదర్శించినట్టయితే మనము వెంటనే కంగారుపడము మనము ప్రతికారము తీర్చుకొనము లేదా వారిని శిక్షించము. మన భాగస్వాములు మన పట్ల విరోధులైనను మనము వారి యెడల ప్రేమగా ఉందుము. భర్తలు తన భార్యల యెడల ప్రేమను కలిగియుందురు. భార్యలు కూడ సహనం, ఓర్పు కలిగి తమ భర్తల యొక్క బలహీనతలను లేదా సమస్యలను భరించవలెనని ఇష్టపడతారు. అలాగే కుటుంబ సభ్యులు కూడ క్షమిస్తారు. ఏ సహాయము కానరానప్పుడు ఓపిక కలిగియుండుట లేదా దీర్ఘశాంతము కలిగియుండుట – ప్రేమ, దయ, సహనం మరియు క్షమాపణను కలిగియుందుము.

**సహనమును అన్వయించుట**

ఈ గుణమును వివాహానికి అన్వయించుటకు, క్రైస్తవుల జంట మనస్సులలో ఈ రకమైన సంభాషణ జరుగుతున్నట్టు ఊహించండి.

| *అసహనముతో కూడిన ఆలోచన* | *బైబిల్‌పరమైన ఆలోచన* |
| --- | --- |
| "నన్ను వేదించుటయే ఆయన లక్ష్యము!" | "మీరు తీర్పు తీర్చబడకుండనట్లు ఎవరికిని తీర్పుతీర్చకుడి!" |
| "నేను కలసి యుండాలనే ప్రయత్నము చేశాను కాని లాభంలేదు. నేను విడాకులు పొందబోవుచున్నాను!" | "సహనము? ఓర్పును? క్షమాపణ? గుణమును ప్రయత్నించారా?" |
| "ఆయన దానికి యోగ్యుడు కాడు!" | "మనము దేవుని క్షమాపణ మరియు సహనమునకు యోగ్యులమా?" |
| "కానీ ఆయన ప్రవర్తన గూర్చి నేను సంతోషముగా లేను!" | "మీ సంతోషమే ప్రధానమైనదా?" |
| "నేను ఎట్టి పరిస్థితులలోను నా భర్తకు విడాకులు ఇచ్చివేయాలి అని అనుకుంటున్నా!" | "దేవుడు జతపరచినవారిని మనుష్యుడు విడదీయరాదు అని యేసు అన్నాడు!" |

| | |
|---|---|
| "కానీ ఆయన అనేకసార్లు నన్ను బాధించాడు!" | "70 సార్లు 7 – మరియు అంతకంటె ఎక్కువ సార్లు?" |
| "నేను ఆయనను అసహ్యించుకొనుచున్నాను!" | "నీ శత్రువులను ప్రేమించు." |

ఈ ప్రతిపాదనలు విడాకులనేవి ఎల్లప్పుడు కూడా తప్పుడు నిర్ణయమని సూచించే ఉద్దేశముతో చేయలేదు. కానీ భాగస్వామి చేసిన పొరపాటులవలన లేక పాపంవలన విడాకులనే తీవ్రమైన చర్యకు పూనుకొనే ముందుగా క్రైస్తవులుగా జాగ్రత్తగా ఆలోచించుటకు సహాయపడునట్లు చేయబడింది.

**సహనము యొక్క విలువ**

ఉదహరణకు, మనము దీర్ఘశాంతము లేదా సహనమును కలిగి మన భాగస్వామి యొక్క తప్పిదములను క్షమించి వారితో కలిసి జీవించుట నేర్చుకొనుటలో నిర్ణయించుకొనినట్లయితే అది మన వివాహము పై ఎట్లు ప్రభావమును చూపును?

*దీర్ఘశాంతమును కలిగియుండుటలో విలువకలదు:*

(1) మనము ఓర్పు కలిగి, క్షమించుటకొలది మనము *మంచి జనులమగుదుము.* మనమే మరింతగా దేవునివలె క్రీస్తువలె అగుదుము.

(2) మనవరకు మనం బాధ్యులం, మన భాగస్వాముల నిమిత్తం బాధ్యులం కాదని తీర్మానించుట ద్వారా మనం సంతోషకరమైన ప్రజలమగుదుము. మన భాగస్వాములు చేసిన దానినిబట్టి మనం బాధింపబడినప్పుడు మనం వారి విషయములో బాధ్యతను స్వీకరిస్తున్నాం. ఈ విధముగా ప్రతి వ్యక్తి తన నిత్యత్వమునకు తానే భాద్యుడని గ్రహించుదుము.

(3) *మన భాగస్వాములు మంచిగా మారెదువారు కావచ్చు.* ఇక్కడ ఒక వైరుధ్యం కలదు. మనము సహనము కలిగి ఉండనివారమైతే, మనము మన భాగస్వాములను మార్చలేమని తప్పక నిర్ణయించుకొనవలసినవారమైయున్నాము. మన భార్యను లేదా భర్తను ప్రేమ పూర్వకముగా ఆధరించాలనే నిర్ణయ ఫలితముగా, తరచూ భార్య లేదా భర్త మార్పుచెందును (అన్ని పరిస్థితులలో కాదనుకోండి).

(4) *మన గృహాలు, మేలైన గృహాలుగా ఉండవలెను.* మనము కొంత స్వేచ్ఛను ఇచ్చువారముగా మారి, మన వివాహ భాగస్వామికి కొంత స్వేచ్ఛనిచ్చి, పదే పదే ఒక విషయాన్ని విడిచినప్పుడు వివాదాలు తగ్గిపోతాయి. ఫలితముగా జీవితములో సంతోషముగా ఉందురు.

(5) *మరీ ముఖ్యముగా,* మనము క్షమించినప్పుడు మనము దేవునిచే క్షమించబడుదుము. మనందరికి క్షమాపణ కావాలి.

**ముగింపు**

దీర్ఘశాంతముగా లేదా సహనము కలిగియుండుటవలన ఒక వివాహము స్థిరపడుటకు సహకరించునని మనకు చెప్పాడు. మీ వివాహములో విభేదాలు ఉన్నప్పుడు, వీటిని ఆత్మీయ విధానములో పరిష్కరించుకొనడానికి ప్రయత్నించండి. ఏది ఏమైనప్పటికి కొన్ని సమస్యలు

లేదా విభేదాలు ఎప్పుడు కూడా పరిష్కరించబడవు; అప్పుడు మీ క్రైస్తవ్యము పరీక్షించబడును; అప్పుడు సహనమునే మీ లక్షణము ప్రాముఖ్యమైనదిగా మారును.

అసలు ఎందుకు మనము సహనమును కలిగియుండాలి? మనము వాస్తవమైన మాటలను త్రిప్పి ఒకసారి చూస్తే: వివాహము యొక్క స్థిరత్వములోని నమ్మకము సహనమును పుట్టించుటకు సహాయము చేయును. వివాహమనేది స్థిరమైనది. నీవు నమ్మినట్టయితే, మీరు వివాహము చేసుకోవాలని ఎంచుకొనినవారితో సహనము కలిగియుందురు మరియు వారిని క్షమించుట నేర్చుకొందురు. ఎందుకనగా మనము తప్పక వారిని క్షమించాలి మరియు – సహనము కలిగియుండాలి!

---

సూచనలు

[1]భార్య లేదా భర్త తన భాగస్వామికై విడిచిపెటుట్టకు బలవంతము చేయబడవచ్చునని చెప్పుటవలన అతను లేదా ఆమె విడి పోయి మరలా వివాహము చేసుకొనుటకు హక్కును కలిగియున్నారని చెప్పుట కాదు. మరియు వివాహము తరువాత మరలా వివాహము చేసుకొను అధికారమును కలిగియున్నాము అని చెప్పుట కాదు. [2]"దీర్ఘశాంతము ... అనేది కోపానికి వ్యతిరేఖమైనది, దయతో సంబంధము కలిగి దేవునికి వాడబడే పదము. నిర్గమకాండము 34:6, LXX, రోమీయులకు 2:4, 1 పేతురు 3:20. దీర్ఘశాంతమనునది పరిస్థితులకు లోబడేటటువంటి లేదా ఇబ్బందులకు లొంగిపోయే గుణము కాదు. ఇది నిరాశకు వ్యతిరేకమైనది మరియు నిరీక్షణతో సంబంధము కలది ..." (C. F. Hogg and W. E. Vine, *The Epistles to the Thessalonians* [N.p.: 1914; reprint Grand Rapids, Mich.: Kregel Publications, 1959], 183-84). [3]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 247.